
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

ఆదివారం 12 జనవరి 2025

నేడు స్వామి వివేకానంద జయంతి 6,7లో

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి 8లో

తెప్పల పోటీల నిర్వహణకు వెనుకంజ 8లో

గంజాయి కాల్చివేత 6,7లో



సంబరాల సంక్రాంతి

సంబరాల సంక్రాంతి వచ్చింది. ఊరూ.. వాడా.. పట్టణం.. నగరం.. అనే తేడా లేకుండా సందడి మొదలైంది. మహిళలు ఇప్పటికే పిండి వంటలు పూర్తి చేసుకుని పండగ పూజలకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గంగిరెద్దుల వారి సన్నాయిలు, హరిదాసుల కీర్తనలు ప్రారంభమయ్యాయి. యువతులు తమ వాకిళ్లను ముగ్గులతో నింపుతున్నారు. బాలలు గాలిపటాలతో హల్‌చల్ చేస్తున్నారు. మూడు రోజుల పండగను ముచ్చటగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా వాసులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్

6,7 పేజీల్లో



న్యూస్ బాక్స్

ఘనంగా సంక్రాంతి వేడుకలు

తంగళ్లపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల కేంద్రంలోని సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అంద జేశారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, గంగ నరసయ్య, సురేష్ పాల్గొన్నారు

కుటీర వస్త్ర పరిశ్రమలకు ఆర్వీఎం క్లాత్ ఆర్డర్లు ఇప్పించండి

సిరిసిల్ల రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలో కుటీర వస్త్ర పరిశ్రమలపై ఆధారపడిన ఆసాములకు కేంద్ర ప్రభుత్వం తయారు చేయిస్తున్న ఆర్వీఎం క్లాత్ ఆర్డర్లను ఇప్పించాలని కుటీర పవర్‌లూం వస్త్ర ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం కన్వీనర్ గౌడ వాసు, కో- కన్వీనర్ కొండ ప్రతాప్ కోరారు. సిరిసిల్ల పర్యటనకు వచ్చిన కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పర్శ రాములు, రాజమల్లు, నారాయణ, సుంచు ప్రకాష్, మేర్గు రమేష్, అల్లె రాము తదితరులు పాల్గొన్నారు.



పండగ పూట ధరల మంట

- సామాన్యులకు తప్పని తిప్పలు
- కాగుతున్న నూనెలు
- ఘాటు తగ్గని వెల్లుల్లి
- నింగినంటిన నిత్యావసర సరుకుల ధరలు



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పండగపూట నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. సంక్రాంతి అంటేనే పిండి వంటలు గుర్తొస్తాయి. పండుగపూట ఏ వస్తువు ముట్టుకున్నా ధరలు మండుటుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారాయి. సరుకులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండుగ పిండి వంటల సంప్రదాయాన్ని వదులుకోలేక తక్కువ మొత్తంలో పిండి వంటలను చేసుకుంటున్నారు.

పప్పులు, నువ్వుల ధరలు

పిండి వంటలకు ఉపయోగించే వస్తువుల ధరలు పెరిగిపోయాయి. శెనగ పప్పు కిలో రూ.100, కందిపప్పు రూ.165, మినప పప్పు రూ.160, పెసర పప్పు రూ.130 చొప్పున ధరలు పలుకుతున్నాయి. సకినాలు, గారెల్లో వాడే నువ్వులు రూ.195, పల్లీలు రూ.130, అరిసెలకు ఉపయోగించే బెల్లం రూ.75 ధర పలుకుతుండడంతో కొనుగోళ్లు తగ్గించుకున్నారు.

మరుగుతున్న వంట నూనె

ఏ వంటైనా నూనెతోనే మొదలవుతోంది. అలాంటిది సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి వంటలకు ఎక్కువగా నూనెనే ఉపయోగించాల్సి ఉంటుంది. పేద వాళ్ల నుంచి ధనికుల వరకు అందరూ వాడే నూనెలు బ్రాండెడ్ మినహా అంతా సమానమే. ప్రస్తుతం పండుగల సందర్భంగా నూనె ధర సల సల మరుగుతోంది. పల్లి నూనె కిలో రూ.150 ఉండగా సన్‌ఫ్లవర్ నూనె రూ.140, పామాయిల్ రూ.95 నుంచి రూ.120 వరకు పెరిగింది. లోకల్ కంపెనీల నూనెలు పది రూపాయల వరకు పెంచారు. నూనెలు అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.

తగ్గని వెల్లుల్లి ఘాటు

తుఫాను ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రాలో కురిసిన వర్షాల ప్రభావంతో వెల్లుల్లి, ఉల్లి ఘాటు తగ్గడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 280 నుంచి 320 వరకు ధర పలుకుతోంది. ఉల్లి ధర తెల్లరకం కిలో రూ.40, ఎర్ర రకం రూ.35 చొప్పున విక్రయిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రధానంగా ఉల్లి గడ్డలు మహారాష్ట్ర నుంచి ఎక్కువగా సరఫరా అవు తాయి. అక్కడ తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతినడంతో ధరలుపెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

ఇంటింటా పిండి వంటలు

జిల్లాలోని ప్రతీ ఇంటా సంక్రాంతి ప్రత్యేక వంటకాలతో ఘుమఘుమలాడుతున్నాయి. సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి సంబరాలను తెస్తుంది. పిండి వంటలకు ప్రత్యేకం. చిన్న పెద్ద తేడా లేకుండా సకినాలు, గారెలు, అరిసెలు, ఇలా ఎన్నో ఇష్టపడి తింటారు. బియ్యపు పిండి ప్రధాన ముడిసరుకుగా కరకరలాడే సకినాలు ముఖ్యమైనవి. వీటితోపాటు గారెలు, అరిసెలు, గరిజలు, మురుకులు, చేగోడిలు, లడ్డూలు, పూస, చెక్కెర పల్లీలు, ఇలా ఎన్నో పిండివంటల తయారీ మహిళలు బిజీగా ఉన్నారు.

వైభవంగా కూడారై ఉత్సవం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సిరిసిల్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కూడారై ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో గోదా రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవానికి భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి పాయసంతో అభిషేకం చేశారు. ధనుర్మాసంలో భాగంగా ఉదయం తిరుప్పావై ప్రవచనాలను వినిపించారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, వేణుచార్యులు, వర్ధన్‌చార్యులు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ నెల 13న గోదారంగనాథస్వామి కల్యాణం నిర్వహించ నున్నట్లు ఆలయ ఈవో మారుతీరావు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు నారాయణపూర్, గొల్లపల్లి ఆలయాల్లో శనివారం కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. గోదా రంగనాథ స్వామిలకు పాయసాన్ని నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలోని సీతారామాలయంలో 108 పాత్రల్లో పాయసం ఉంచి, వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుడారై వ్రతం చేపట్టారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఇల్లంతకుంట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలు తగ్గుతాయని ఎంవీఐ వంశీధర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా శనివారం ఇల్లంతకుంటలో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పాఠశాలల బస్సుల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను బస్సులో ఎక్కించేటప్పుడు, దింపేటప్పుడు తొందరపడవద్దని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. వాహనం స్టార్ట్ చేసే ముందు చుట్టూ చూసుకోవాలన్నారు. ఏఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్‌వర్మ, పీసీలు ప్రశాంత్, ఎల్లేష్, ఆటోయూనియన్ అధ్యక్షులు రవి, ఇమ్రాన్, సాయిలు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



దివ్యాంగురాలితో మాట్లాడుతున్న బండి సంజయ్

సిరిసిల్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేద్దామని, అభివృద్ధి సాధిద్దామని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ ఏడీఐపీ, రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకాల కింద రూ.69.54 లక్షల విలువైన 675 ఉపకరణాలను 322 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జిల్లాలో 1930 మంది దివ్యాంగులకు రూ.2.33 కోట్ల విలువైన పరికరాలను పంపిణీ చేశామన్నారు. కేవలం నాలుగేళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమం కోసం వంద కోట్ల రూపాయలకుపైగా నిధులు ఖర్చు చేశామన్నారు. దివ్యాంగులు, వృద్ధుల ఆశ్రమాలకు కేంద్రం పెద్దఎత్తున ఖర్చు చేస్తోందన్నారు. సిరిసిల్ల జిల్లాకు త్వరలో నవోదయ స్కూల్ మంజూరు కాబో తోందన్నారు. ఇందుకోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. గతంలో వేములవాడకు ప్రసాద్ స్కీం కింద నిధులు ఇస్తామన్నా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం తాము ప్రతిపాదనలు పంపిన వెంటనే పంపిందని అన్నారు. అతి త్వరలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చనున్నట్లు చెప్పారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్నానంటే ప్రజలు పెట్టిన భిక్షేనని, మీరు గెలిపిస్తేనే ఈ స్థాయికి వచ్చానని అన్నారు. అవసరమైన నిధులు కేంద్రం నుంచి తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి పరికరాలు అందించడమే తన లక్ష్యమన్నారు. దివ్యాంగులు మనోధైర్యంతో నిత్యం జీవితం కొనసాగిస్తారని, వారిలో నీతి, నిజాయితీ ఎక్కువని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, తర్వాత అందరం ప్రజల కోసం నిజాయితీగా పనిచేయాలని అన్నారు. దివ్యాంగుల ఉపాధి కోసం జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం, ప్రతీ ఒక్కరికి రూ.18 వేల వరకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం వంటివి అభినందనీయమని అన్నారు.

కబ్జా కోరులపై ఉక్కుపాదం మోపండి

రాష్ట్ర ప్రభుత్వాన్ని, కలెక్టర్‌ను మళ్లీ కోరుతున్నానని, పేదల భూములను కబ్జా చేసినోళ్లపై ఉక్కుపాదం మోపాలని బండి సంజయ్ అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రైవేటు పరం చేశారని, అలాంటి వారిని ఉపేక్షించవద్దని అన్నారు. మీ వెంట వేలాది మంది అండగా ఉంటారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయన్నారు. ప్రభుత్వ భూములన్నీ ప్రైవేటు పరం చేశారని ఇకపై అలా జరగడానికి వీలులేదని అన్నారు. బుల్డోజర్లు దించాలన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నాని, దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీనవర్గాలకు చెందిన నాయకులు కరీంనగర్ జిల్లాలో గొప్ప స్థాయికి ఎదగడం వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్ల జిల్లాలో 9 వేల మదికి పైగా

మిగతా 8వ పేజీలో



ఉపకరణాలు పొందిన దివ్యాంగులతో బండి సంజయ్



నివాళి అర్పిస్తున్న కేంద్ర మంత్రి బండిసంజయ్

ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

సిరిసిల్ల కలెక్టరేట్, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా వెనుకబడిన తరగతులు అధికారి ఆధ్వర్యంలో ఓబన్న జయంతి నిర్వహించారు. ఓబన్న చిత్రపటం వద్ద బండి సంజయ్ కుమార్, విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబన్న 1857లో జరిగిన సిపాయిల పోరాటం కంటే ముందుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజుమనోహర్, జడ్పీ సీఈవో వినోద్‌కుమార్, డీపీఆర్వో వంగరి శ్రీధర్, వడ్డెర కుల సంఘం నాయకులు అధికారులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





క్యూలో బారులుదీరిన భక్తులు, ఆలయ గోపురాలు శుద్ధి చేస్తున్న ఫైర్ సిబ్బంది

వేములవాడ కల్చరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవుల సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పార్వతీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం కోడె మొక్కు చెల్లించుకున్నారు. బద్దిపోచమ్మను దర్శించుకున్నారు.

● శని త్రయోదశి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న భీమేశ్వర ఆలయంలో నవగ్రహాలకు తైలాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శనీశ్వరుడికి పూజలు చేశారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

రాజన్న ఆలయ గోపురాల శుభ్రం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి గోపురాలను, కమాన్లను ఫైర్ ఇంజన్ సహాయంతో ఫైర్ సేఫ్టీ సిబ్బంది శనివారం శుభ్రం చేశారు. మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయ గోపురాలను శుభ్రం చేస్తున్నట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.

ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్రహోం శాఖ సహాయ మంత్రి

బండి సంజయ్‌కుమార్

ఇల్లంతకుంట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి శనివారం పెద్దలింగాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాన్ని ప్రారంభించారు. రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. పెద్దలింగాపూర్‌లో ఆసుపత్రి ఉండడంతో దాచారం, అనంతగిరి, సిరికొండ, రామోజీపేట తదితర గ్రామాలకు వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్, ఓపీ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కీమ్యానాయక్, జిల్లా వైద్యాధికారి రజిత, మండల వైద్యాధికారి శరణ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, సెస్‌డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకట రమణారెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ స్వప్నాకర్ణాకర్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్‌రెడ్డి, నాయకులు పసుల వెంకటి, ఆనందరెడ్డి, వినయ్‌కుమార్, కేతిరెడ్డి నవీన్‌రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్ యాదవ్, మధుసూదన్‌రెడ్డి, శరత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఆస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

బండి సంజయ్‌కి ఘనస్వాగతం

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కి బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు సమస్యలు విన్నవించారు. నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అశోక్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగసముద్రాల సంతోష్, శ్రావణ్, శ్రీకాంత్, స్వామి, సాయగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజల కోసం కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

(5వ పేజీ తరువాయి)

దివ్యాంగులకు పింఛన్ పంపిణీ చేస్తున్నామన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు ప్రభుత్వ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వేములవాడ దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం రూ.75 కోట్ల పరిపాలన మంజూరు ఇచ్చిందన్నారు. ఆలయ అభివృద్ధికి కేంద్ర మంత్రి సహకారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాద్ స్కీం కింద నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలతో చర్చించి వేములవాడ ప్రాంతంలో ఉన్న పాఠశాలలను సీఎస్ఆర్ కింద అభివృద్ధి చేయాలని కోరారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ అలింకో ద్వారా శిబిరాలు నిర్వహించి 675 మంది దివ్యాంగులకు రూ.65 లక్షల విలువైన ఉపకరణాలు పంపిణీ చేశామన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాము, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్మల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మండల అభివృద్ధికి ప్రభుత్వ విప్ కృషి

కోనరావుపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల వెంటే ఉంటూ అభివృద్ధి కృషి చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏబీవీపీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఏకవచనంగా సంబోధిస్తూ అభివృద్ధి చేయడం లేదని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో అధికారం లేకున్నా మండల కేంద్రాలకు కాలేజీలు తెచ్చిన ఘనత ఆది శ్రీనివాస్‌కే దక్కిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వెంటే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు దయాకర్, వేణు రెడ్డి, షేక్ అష్రఫ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విహార యాత్రకు వెళ్లిన విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులను ఉపాధ్యాయులు శనివారం హైదరాబాద్‌కు విహార యాత్రకు తీసుకవెళ్లారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధానో పాధ్యాయుడు గణేష్ తెలిపారు.

బాలికపై అత్యాచారయత్నం

కోనరావుపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలంలో ఓ బాలికపై వృద్ధుడు అత్యాచారానికి యత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మండలానికి చెందిన వృద్ధుడు బాలికపై అత్యాచారానికి యత్నించినట్లు బాధితులు ఫిర్యాదు చేసినట్లు, పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

ఘనంగా ఓబన్న జయంతి

సిరిసిల్ల టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో టీవీవైఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని నిర్వహించారు. టీవీవైఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల నాంపల్లి, జిల్లా ఉపాధ్యక్షుడు దండుగుల వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి శివరాత్రి అయిలయ్య, జిల్లా లీగల్ అడ్వయిజర్ బోదాస్ రమేష్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి కొడదల మల్లేశం, పల్లపు ఇసాక్, సిరిసిల్ల మండల అధ్యక్షుడు శివరాత్రి కనకయ్య, వేములవాడ పట్టణ అధ్యక్షుడు శివరాత్రి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధుడు ఓబన్న జయంతి నిర్వహించారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు గోగుల రమేష్, ప్రధాన కార్యదర్శి గండికోట రవి, మండల అధ్యక్షుడు దండుగుల అంజి, జిల్లా కోశాధికారి సూర ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల్ యూత్ అధ్యక్షుడు దండుగుల నవీన్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఒడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఓబన్న జయంతి నిర్వహించారు. స్థానిక సాయిబాబా కమాన్ సమీపంలో ఓబన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు.నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, లక్ష్మన్, రమేశ్, రవి, గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేటలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు అధ్యక్షతన శనివారం ఓబన్న జయంతి నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, మండల అధ్యక్షుడు పిట్ల బాబు, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు కొమరయ్య, గంభీరావుపేట మండల వైస్ ప్రెసిడెంట్ బోధస్ రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఓబన్న చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్‌ఎస్

ముస్తాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో పెట్రోలు బంకును శనివారం పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్ గంభీరంగా మాట్లాడుతూనే లోపల భయపడుతున్నారన్నారు. భూకబ్జాల బాగోతం ఒక్కోక్కటిగా భయటపడుతోందన్నారు. వెయ్యి ఎకరాలు కబ్జా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం పావలా భూమి స్వాధీనం చేసుకుందని అన్నారు. కబ్జా చేసిన బీఆర్‌ఎస్ భవన్‌లో ఇష్టారీతిలో మాట్లాడుతున్నారన్నారు. నిర్వాహకులు బండి శ్రీకాంత్, బాదవేని అంజాగౌడ్, శ్రీకాంత్‌చారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు పాల్గొన్నారు.

● మండలంలోని గూడెంలో ఓబన్న విగ్రహాన్ని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఒడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి దేవరాజు, గ్రామ అధ్యక్షుడు కనుకయ్య పాల్గొన్నారు.

ముస్తాఫనగర్‌లో ఉర్సు ఉత్సవాలు



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

గంభీరావుపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌లో శనివారం ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముస్తాఫనగర్ హజ్రత్ మీరా శెఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గంభీరావుపేటలోని పూజారి అబ్దుల్ రహీం ఇంటి నుంచి గంధాన్ని దర్గా వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. రెండు రోజుల ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు.

కాంగ్రెస్ పాలనలో అమలుకు నోచుకోని హామీలు

సిరిసిల్ల టౌన్ జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సర కాలం గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని బీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం జిల్లా బీఆర్‌టీయూ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బీడీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింలు, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబయ్, బీఆర్‌టీయూ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు పోరండ్ల రమేష్, నాయకులు కోల శ్రీనివాస్, దేవయ్య, గొట్టె దేవేంద్ర, మంజుల పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదు

సిరిసిల్ల క్రైం, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సీఎంను అవమానపరిచే విధంగా పోస్టర్లు అంటిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని అన్నల్‌దాస్ భాను శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిరిసిల్లలో రైతు బంధు ఎప్పుడు ఇస్తావ్ అంటూ పోస్టర్లు గోడలకు అంటిస్తున్నారని, వాటిని పంచుతున్నారని పేర్కొన్నారు. ప్రశ్నించగా బీఆర్‌ఎస్ నాయకులు చెబితే అంటిస్తున్నామని చెప్పారన్నారు.

మంకు రాజయ్య సేవలు మరువలేం

సిరిసిల్ల టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టి ఆధునిక సంఘం సంస్కర్తగా చరిత్రలో నిలిచిపోయిన మంకు రాజయ్య సేవలను మరువలేమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టీపీఎల్ - 4 క్రికెట్ పోటీలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతనిధి పర్శహన్మండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి విధులు నిర్వహించిన మంకు రాజయ్య, చిన్నారి మైదంశెట్టి నక్షత్ర జ్ఞాపకార్థం టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ స్టాలిన్, శర్మన్‌నాయక్, భాస్కర్, నవీన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలోని వరండ నూతన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ నాయకులు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. రూ.25 లక్షలు కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని విన్నవించారు. కేకే మహేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని నాయకులు బాల్‌రెడ్డి, దేవయ్య పేర్కొన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చొక్కాల రాము

సిరిసిల్ల టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చొక్కాల రాము ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో శనివారం రహస్య బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి చొక్కాల రాము, కోల నరసయ్య, యామ తిరుపతి పోటీ చేయగా కోల నర్సయ్యపై 14 ఓట్ల తేడాతో రాము విజయం సాధించారు.

నేతన్న కుటుంబాలకు ధీమా

సిరిసిల్ల టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మూడు పథకాలను ప్రకటించి తెలంగాణలోని నేతన్నల కుటుంబాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ధీమా నింపిందని లాల్ బాహుట చేనేత పవర్‌లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం పద్మశాలి సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేతన్నల కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మూడు పథకాలను నేత కుటుంబాలు స్వాగతిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఓట్లు, సీట్ల కోసం రాజకీయం చేశాయన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అవసరమైన పథకాలను తీసుకురావడంపై అభినందిస్తున్నామన్నారు. సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, కాంగ్రెస్ చేనేత సెల్ పట్టణ అధ్యక్షుడు బండారి అశోక్, సిరిసిల్ల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం, లాల్ బాహుట చేనేత పవర్‌లూం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, నాయకులు పాల్గొన్నారు.

దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ డప్పుల అశోక్, నాయకులు బైరగోని రమేష్, చంటి బాబురావు, దుమ్మ ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కవి సమ్మేళనంలో డాక్టర్ రాణీప్రసాద్

సిరిసిల్ల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లోని సూరత్‌లో విశ్వ హిందీ దివస్ సందర్భంగా జాతీయ స్థాయిలో శనివారం నిర్వహించిన కవి సమ్మేళనానికి బాల సాహితీవేత్త డాక్టర్ రాణీ ప్రసాద్ హాజరయ్యారు. తన కవిత్వంతో అకట్టుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కవులు పాల్గొని హిందీలో కవిత్వాన్ని వినిపించారు. ఇందులో రాణీప్రసాద్ సృజనాత్మమైన అంశాలపై కవిత్వాన్ని వినిపించడంపై పలువురు అభినందించారు.



కవిత వినిపిస్తున్న బాలసాహితీవేత్త రాణీప్రసాద్

నర్సయ్య గౌడ్ సేవలకు నంది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న నర్సయ్యగౌడ్

గంభీరావుపేట జనవరి 11 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవాకర్త మల్లుగారి నర్సాగౌడ్ విశిష్ట సేవలకు తెలుగు వెలుగు సాహితీ కళావేదిక జాతీయ నంది పురస్కారానికి ఎంపిక చేసింది. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో త్యాగరాయగాన కళా నిలయంలో పురస్కారాన్ని అందజేశారు. నర్సయ్య గౌడ్ 46 సంవత్సరాల నుంచి చేస్తున్న వివిధ రకాల సేవలకు గుర్తింపుగా పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పురస్కారం పొందడం ఆనందంగా ఉందని నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

ఆలయ ఏఈవో హరికిషన్‌పై ఫిర్యాదు

వేములవాడ కల్చరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయ ఏఈవోగా గతంలో విధులు నిర్వర్తించి, ప్రస్తుతం యాదగిరిగుట్టలో విధులు నిర్వర్తిస్తున్న హరికిషన్‌పై రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హరికిషన్ నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ సమర్పించి ఏఈవోగా పదోన్నతి పొందినట్లు విజిలెన్స్ అధికారులు దర్యాప్తులో వెల్లడైనట్లు ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినట్లు, ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం రాత్రి వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు.

హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం

సిరిసిల్ల టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. తెలంగాణ చేనేత అభయహస్తంలోని హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం జీవోను విడదల చేయడాన్ని హర్షిస్తూ శనివారం సిరిసిల్ల పట్టణం చేనేత చౌక వద్ద కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రవాణా శాఖ మంత్రి ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మంహేందర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడతూ నేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతన్న పొదుపు, నేతన్న భద్రతా, నేతన్న భరోసా పథకాలను అమలు చేశారన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెల్మల స్వరూపతిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, కౌన్సిలర్ కుడికాల రవికుమార్, మాజీ కౌన్సిలర్లు యెల్లె లక్ష్మీనారాయణ, ఆడెపు చంద్రకళ, వెంగళ లక్ష్మీనర్సయ్య, ఆడెపు ప్రభాకర్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు కాముని రజనీకాంత్, వెల్మల తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పద్మశాలి సిరిసిల్ల అధ్యక్షుడు గోలి వెంకటరమణ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలను ప్రవేశ పెట్టినందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి తంగళ్లపల్లి మండలంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. పద్మశాలి సంఘం నాయకులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు రాపెల్లి ఆనందం, మోర రాజు, జలగం ప్రవీణ్, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేసీఆర్‌ను కలిసిన చల్మెడ



కేసీఆర్‌కు రాజన్న ప్రసాదం అందజేస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర రావును వేములవాడ బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌కు వేములవాడ రాజరాజేశ్వరస్వామి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

వేములవాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ, సిరిసిల్ల నియోజక వర్గాల పరిధిలో వివిధ మండలాలకు భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా రాపల్లి శ్రీధర్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడిగా బూరుగుపల్లి పరమేష్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడిగా బుర్ర శేఖర్ గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షుడిగా మిరియాల్కార్ బాలోజీ, చందుర్తి మండల అధ్యక్షుడిగా మొకిలె విజయేందర్, కథలాపూర్ మండల అధ్యక్షుడిగా మల్యాల మారుతి, తంగళ్లపల్లి మండల అధ్యక్షు డిగా వెన్నమనేని శ్రీధర్‌రావు, వీర్నపల్లి మండల అధ్యక్షుడిగా మాలోతు లక్ష్మి నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నాగుల మల్లేష్, జక్కుల తిరుపతి, చెట్టిపల్లి వెంకటేశ్వరరావు, గొట్టేరు రామచంద్రం, పోసెట్టి రాకేష్, కథ లాపూర్ మహేష్, కోల అంజనేయులు, గురుకుల దేవేందర్ రెడ్డిని నియమిం చినట్లు వెల్లడించారు. ఈ సంద ర్భంగా వారిని ప్రతాపరామకృష్ణ, నాయకులు రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, బండ మల్లేశం యాదవ్, గోపు బాలరాజు సన్మానించారు.



మండల అధ్యక్షులతో ప్రతాప రామకృష్ణ

తెప్పల పోటీల నిర్వహణకు వెనుకంజ

- ముందుకురాని దాతలు
- రెండేళ్లుగా ఏర్పాటు
- ప్రభుత్వం సహకరించాలని

క్రీడకారుల విజ్ఞప్తి



రుద్రవరం బ్యాక్ వాటర్‌లో తెప్పల పోటీల్లో మత్స్యకారులు(ఫైల్)

వేములవాడ కల్చరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): రెండేళ్లుగా నిర్వహిస్తున్న తెప్పల పోటీలకు ఈసారి ఏర్పాట్లు కనిపించడం లేదు. మిడ్‌మానేరులో ముంపునకు గురైన రుద్రవరం గ్రామంలోని మత్స్యకారులు డ్యామ్‌లో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో తెప్పల పోటీలను నిర్వహిస్తున్నారు. మత్స్యకార్మికులు గతంలో రూ. లక్ష ఖర్చు చేసి పోటీలను నిర్వహించేవారు. ఈ నెల 16వ తేదీన తెప్పల పోటీల నిర్వహణకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉండడంతో ఖర్చులకు డబ్బులు లేక నిర్వహణకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కేవలం రుద్రవరం గ్రామానికి చెందిన మత్స్యకార్మికులు మాత్రమే పోటీ పడేవారు. దాతలు ముందుకు వచ్చి జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహిస్తే పెద్ద సంఖ్యలో యువకులు పోటీలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు మత్స్యకారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని పోటీలను నిర్వహించాలని కోరుతున్నారు.

దాతల కోసం ఎదురు చూస్తున్నాం

- తునికి నరేష్, మత్స్యకారుడు, రుద్రవరం



రెండేళ్లు గ్రామంలోని దాతల సహకారంతో, మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో తెప్పల పోటీలను నిర్వహించాం. ఈ సంవత్సరం పోటీల్లో పాల్గొనేందుకు చాలా మంది యువకులు ఇతర గ్రామాల నుంచి ఫోన్‌లు చేస్తున్నారు. దాతలు లేకపోవడంతో పోటీల నిర్వహణకు వెనుకంజ వేయాల్సి వస్తోంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారన్ని కోరుతాం.

సినీ రచయితపై చర్యలు తీసుకోవాలి



ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వేములవాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): రజకుల మనోభావాలు దెబ్బతీసిన సినీ రచయిత త్రిపురనేని చిట్టిబాబుపై చర్యలు తీసుకోవాలని స్థానిక రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వేములవాడ ఏఎస్పీ శేషాద్రినికి ఫిర్యాదు చేశారు. ఓ న్యూస్ ఛానల్ డిబేట్ సందర్భంగా సినీ రచయిత త్రిపురనేని చిట్టిబాబు రజకులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి సతీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో జీవిస్తున్న రజకులను కించపరిచేలా మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలన్నారు. చిట్టిబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతామని హెచ్చరించారు. రజక సంఘం నాయకులు మొగిలి అంజయ్య, సుద్దాల నర్సయ్య, నేరెళ్ల నర్సయ్య, నరేష్, నేరెళ్ల శ్రీనివాస్, మొగిలి చంద్రశేఖర్, కాసర్ల శ్రీనివాస్, మొగిలి రమేష్, రేవంత్, కుంటయ్య ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

బస్టాండ్‌లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి


కరీంనగర్ బస్టాండ్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న ఏసీపీ వెంకటస్వామి

పోలీసుల పేరు చెప్పి డబ్బులు వసూలు

● ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

కోడిపందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

● ఇద్దరి అరెస్టు, కోడిపుంజు స్వాధీనం



ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

గూడ్స్ వ్యానును ఢీకొన్న లారీ : డ్రైవర్‌కు తీవ్రగాయాలు.

సింగరేణి సెక్యూరిటీగార్డు ఆత్మహత్య

సోషల్ మీడియాలో అసభ్యకరంగా మహిళల ఫొటోలు

రేషన్ బియ్యం పట్టివేత

పుస్తెల తాడు అపహరణ


రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నరసింహుడి సన్నిధిలో లోకాయుక్త చైర్మన్ పూజలు



లోకాయుక్త వెంకటరాములు సన్మానిస్తున్న ఈవో సంకటాల శ్రీనివాస్

సంబరాల సంక్రాంతి

ముగ్గుల ప్రాశస్త్యం...









బసవన్నల సందడి

- ఇళ్లలో పిండివంటల ఘుమఘుమలు
- గ్రామాల్లో గంగిరెద్దులు.. హరిదాసులతో పండుగ శోభ
- వాకిళ్లలో రంగవల్లులు
- నోముల పంపిణీకి అతివలు సిద్ధం

హరిదాసులు ప్రత్యేక ఆకర్షణ









కనువిందు చేసే పతంగులు...



మార్కెట్‌లో సందడి





రెడీమేడ్ ఫుడ్స్‌కు గిరాకీ



నోరూరించే పిండి వంటలు



అతివలకు ప్రత్యేకం.. నోములు



సంక్రాంతి వస్తే సందడే సందడి



పిండి వంటలు చేయాల్సిందే..



సౌభాగ్యవతి నోములు




కుడాల్ నోము అత్యంత ప్రధానమైనది



నవజాతి నిర్మాణానికి పునాది

● స్వామి బోధనలు యువతకు దిక్సూచి ● నేడు వివేకానంద జయంతి



● స్వామి వివేకానంద జీవితం

● యువతకు సందేశం

వివేకానంద బోధనలు ఇష్టం



సమాజంలో గౌరవంగా జీవించాలి



ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



సాయం కోసం స్పందించాలి



అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

● ప్రముఖుల పూజలు

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

భూ కబ్జా కేసులో ఇద్దరి రిమాండ్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

గంజాయి కాల్చివేత

ఎస్‌యూ పరీక్షల నియంత్రణ అదనపు అధికారిగా శ్రీవాణి


శ్రీవాణికి నియామక పత్రం ఇస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్